


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 02 మే , 2026 | పేజీలు : 06


# మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలు

## సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ సత్యం




**ప్రజాపక్షం/చండూరు:** కార్మికుల హక్కుల రక్షణకు కార్మికులు మే డే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. చండూరు మండల కేంద్రంలోని గుండ్రపల్లి చౌరస్తా వద్ద ఉన్న అమరజీవి కామ్రేడ్ మందడి నర్సింహ్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మే డే ఉత్సవాల సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సిపిఐ అరుణ పతాకాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పార్టీ నాయకులు , కార్మిక సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్ల రాజు రామలింగయ్య, సిపిఐ చండూ రు మండల కార్యదర్శి సతీష్ కుమార్ , ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేశ్ , మండల పార్టీ సహా య కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంక టేశ్వర్లు , మండల మండల కార్యవర్గ సభ్యుడు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు రాములు పాల్గొన్నారు,



## పోరాటం ద్వారానే హక్కులు : ఎమ్మెల్యే వేముల

**ప్రజాపక్షం/నకిరేకల్:** పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు,జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,సాకుంట్ల నరసింహ,వంటపాక కృష్ణ,గింజల లక్ష్మి పాల్గొన్నారు.



## మేళ్లచెరువులో ఘనంగా మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే ఉత్సవాలను ఘనంగానిర్వహించారు. సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలైన భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి 140 మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఉస్తేల సృజన హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకురాలు ఉప్పతల కోటమ్మ, మేళ్లచెరువు మండల కార్యదర్శి గొంగరెడ్డి భద్రారెడ్డి, చిదిరాల యల మంద, కందిబండ వెంకటేశ్వర్లు, సోమగాని మల్లయ్య, ఆళ్ల కోటేశ్వరరావు, వేముల రమణ పాల్గొన్నారు.



## కార్మికుల హక్కులను పరిరక్షించాలి : యానాల

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే పురస్కరించుకొని శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అరుణ పతాకాలను జిల్లా పార్టీ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, మండల సమితి సభ్యులు బొడిగె సుదర్శన్, చొప్పరి వెంకటేష్, కనక బోయిన



ఆంజనేయులు, నందు తదితరులు పాల్గొన్నారు.

## 8 గంటల పని హక్కును కాపాడుకుందాం : ఇమ్రాన్

**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రపంచ కార్మికుల పోరాటాల ఫలితంగా సాధించిన 8 గంటల పని హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్క కార్మికుని బాధ్యత అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం 141వ మే డే సందర్భంగా భువనగిరి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్, సివిల్ సప్లై హమాలీ యూనియన్, కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి యూనియన్, కొత్త బస్టాండ్ వద్ద ఉప్పల్, ఘట్కేసర్, యాదగిరిగుట్ట, వలిగొండ, మోత్కూరు, తుక్కాపూర్, స్వర్ణగిరి , రేణుక ఎల్లమ్మ గుడి ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి ఎండి ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించ అనంతరం అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పస్తువుల అభిలాష్, నాయకులు చింతల మల్లేష్, పిన్నం జగన్, వల్దస్ నరసింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోత్కూర్ :** మేడే ఉత్సవాలను పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ పట్టణ కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాషికంటి లక్ష్మి నరసయ్యలు పాల్గొని మాట్లాడారు. సివిల్ సప్లై యూనియన్ జెండాను అధ్యక్షుడు పురుగుల రవి, చెరువుగట్టవద్ద ఏఐటీయూసీ జెండాను ఏఐటీయుసీ మండల అధ్యక్షులు జంగ నరసయ్య, పాత బస్టాండ్‌లో పార్టీ జెండాను గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, అంగడి బజార్‌లో జెండాను సీనియర్ నాయకుడు తాడూరు లక్ష్మి నరసయ్య, సుందరయ్య కాలనీలో ఉన్న జెండాను మోత్కూరు పట్టణ సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, తాపీ సంఘం జెండాను ఏఐటీయూసీ మండల కార్యదర్శి తొంట తిరుపయ్య, కెఆర్ భవనం ముందు పార్టీ జెండాను పాశి కంటిలక్ష్మి నరసయ్య ఎగురవేశారు.

## బుద్ధవనంలో వైభవంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో శుక్రవారం 2570వ బుద్ధ పూర్ణిమ వేడుకలు వైభవంగా నిర్వహించారు.బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారుల ఆట స్థలం,నూతన సైనేజీలను మంత్రి ప్రారంభించారు. బుద్ధుని పాదాల వద్ద, ఆచార్య నాగార్జున విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధుని బోధనలు శాంతి, సద్భావనలను అందిస్తాయన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూమనిషి జీవితంలో దుఃఖానికి కారణం కోర్కెలేనని, దుఃఖ నివారణకు ఆ కోర్కెలను నియంత్రించడం అవసరమని, అష్టాంగ మార్గాన్ని అనుసరించడం ద్వారా శాంతి సాధ్యమవుతుందని, అహింసా మార్గం ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం నెలకొంటుందని తెలిపి బుద్ధవనాన్ని మరింత అభివృద్ధి చేసి హంగులతో తీర్చిదిద్దుతూ దీనిని ఒక మినీ శిల్పారామంగా రూపుదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టూరి జం స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్,టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి, పురావస్తు శాస్త్రవేత్త ఈమని శివనాగిరెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.





## మహిళలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

**ప్రజాపక్షం/మునగాల:** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీలకు మహిళ శిశు సంక్షేమ శాఖలోని మహిళ సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకోఆర్డినేటర్ చైతన్య పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహలు చేసినట్లయితే ఫోక్స్ చట్టం ద్వారా కేసు నమోదు చేస్తారని, గ్రామంలో బాల్య వివాహలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మహిళ సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్టు వినోద్, భవ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య పాల్గొన్నారు.

## పంటల మార్పిడితో రైతులకు మేలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వ్యవసాయంలో పంటల మార్పిడితో రైతులకు మేలు జరుగుతుందని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త ఆర్. సుశీల, మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మి ప్రసన్నలు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతుల వద్దకు వ్యవసాయ సేవల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పెండ్లిపాకుల రైతుల వేదికలో రైతులకు వ్యవసాయంలో మెలకువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో జానకిరాములు, ఏఈవో సురేష్, మాధురి, పెండ్లిపాకుల సర్పంచ్ బోయిన శేఖర్‌యాదవ్, పంచాయతీ కార్యదర్శి దన్‌సింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని కోటమర్తి గ్రామంలో శ్రీ సీతాసమేత శ్రీరామచంద్రస్వామి ఆలయ శిలావిగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్రీరాముల జ్యోతి, మాజీ ఏఎంసీ చైర్మన్ మహేందర్ నాథ్, గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రావు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వేసవి సెలవుల్లో విద్యార్థులు టివి, ఫోన్ మాధ్యమాలను జ్ఞానాభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాలని మండల విద్యాధికారి ఎం.బాలు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రీడల, సాంసృతిక నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలను వేసవి శిక్షణ శిబిరంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పిడి ఎం.యాదగిరి, ఉపాధ్యాయులు బాలు, స్థానికులు రాపోలు నవీన్, వెంకటేశ్వర్ల, సరిత పాల్గొన్నారు.

# దేవాలయాల సంరక్షణ మనందరి బాధ్యత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** దేశంలోని దేవాలయాల సంరక్షణ మనందరి బాధ్యతనీ అన్ని సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేస్తే భక్తులు తాకిడి పెరిగి ఆదాయం పెరుగుతుందని జాతీయ ఎస్సీ కమిషన్ నెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన ఎరుకల నాంచారమ్మ దేవాలయ వార్షికోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోనే ఏకైక దేవాలయంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాన్ని దర్శించడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధి కోసం గ్రామస్తులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పెరమాండ్ల మహాలక్ష్మి దానయ్య, ఎరుకలి సంఘం అధ్యక్షులు కూతాడి రాములు, బణపురం ప్రభాకర్ బూరాకుల రాములు, సత్యనారాయణ కూతాడి భాస్కర్, ఉట్టుకూరు అశోక్ గౌడ్, ఏలే చంద్రశేఖర్, మేకల రవీందర్, డబ్బికార్ సాహెష్, చిక్క కృష్ణ, గంజి బస్వలింగం భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశాలతో పండగ వాతావరణం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇందిరమ్మ గృహ ప్రవేశాలతో ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొన్నదని పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7వార్డులో బోడ ఉమావతి నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. భువనగిరి శాసన సభ్యులు సహకారంతో పట్టణానికి ఎక్కువ సంఖ్యలో రెండో దశలో ఇందిరమ్మ గృహాలను మంజూరు కావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కౌన్సిలర్స్ డాక్టర్ వేణు కావ్య మున్సిపల్ వార్డు ఇన్చార్జి చిలివేరు గీత పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కార్మిక, కర్షక లోకానికి ఐఎన్‌టియుసి జెండా అండగా నిలుస్తుందని ఐఎన్‌టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడే వేడుకలను ఐఎన్‌టియుసి ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. డప్పు, చప్పులతో ఆట పాటలతో, కళాకారుల నృత్యాలతో హుజూర్‌నగర్ ప్రధానరహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాల వారు ఏర్పాటు చేసిన జెండాలను నాగన్నగౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, తన్నీరు మల్లిఖార్జున్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణకుమార్ దేశ్‌ముఖ్, బెల్లకొండ గురవయ్య, చిట్యాల అమరనాధ్‌రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, గుంటుక కరుణాకర్‌రెడ్డి, సలిగంటి జానయ్య పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యువజన సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/చింతపల్లి :** అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీ మండల కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేడ్కర్ సంఘం నాయకులు వింజమూరి కృష్ణ మాదిగ, ఎర్ర జగన్, ఎలిమినేటి నరసింహ, మాసని పెద్దయ్య, కుర్మేటి వెంకటరమణ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేడ్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా బావుండ్లపల్లి చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ, కోశాధికారిగా కుర్మేటి ప్రదీప్, ఆర్గనైజింగ్ చైర్మన్‌గా ఎర్ర కిరణ్, ఉపాధ్యక్షులుగా చేవూరి రవీందర్, గోవింద్ గిరి, ఏర్పుల డావలయ్య, సహాయ కార్యదర్శులుగా గాలి ప్రకాష్, చెట్టిపల్లి మురళి, ఆరెకంటి యాదగిరి, ప్రచార కార్యదర్శులుగా ఎర్ర రాకేష్, కంబాలపల్లి శేఖర్, ఏర్పుల జంగయ్యతో పాటు మరో ఇరువై మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా వింజమూరి కృష్ణ మాదిగ, ఎర్ర జగన్, ఎలిమినేటి నరసింహ, వింజమూరి రవి, మాసని పెద్దయ్య, కాసారపు శీను, ముచ్చర్ల యాదగిరి, నట్వ గిరిధర్, ఎస్ కే సలీం, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రవి, వాంకుడోత్ బాలేసింగ్, బైకని రాములు, కుర్మేటి రాజులను ఎన్నుకున్నారు, ఎన్నికైన నూతన కమిటీని పలువురు అభినందిచారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, ఎన్నికకు సహకరించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇష్టపడి విద్యనభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు

**ప్రజాపక్షం/చండూరు:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉత్తమ ఫలాతాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫతితాలలో చండూరు పట్టణంలో గల కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన సిహెచ్ మధు 577 మార్కులు ,ఆర్. బిందు 562 మార్కులు , ఏ శివ గణేష్ 558 మార్కులు సాధించి మండలంలో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. ఇట్టి విద్యార్థులను సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం శాలువాతో సన్మానించి,షీల్డ్ లతో సత్కరించి అభినందించారు. పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్సీ సత్యంకు బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు జి. చంద్రశేఖర్ , ప్రిన్సిపల్ మహబూబ్ ఆలీ ,ఇన్చార్జీ స్వప్న , సరిత , వైస్ ప్రిన్సిపాల్ మిల్కీ రాజు , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎస్. మానస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఇండస్ట్రీయల్ యజమానులకు, విద్యార్థులకు షీల్డ్‌లు అందజేశారు. అనంతరం కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి జానీపాషా, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, కార్మిక నాయకులు, పరిశ్రమల యజమాన్యాలు, కార్మికులు పాల్గొన్నారు.

## నాదెళ్ల బాలకృష్ణకు శ్రమశక్తి అవార్డు



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ రూరల్‌లో సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాదెళ్ల బాలకృష్ణకు శ్రమశక్తి అవార్డు దక్కిం ది. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో కార్మిక మంత్రి వివేక్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం శ్రమయే దైవంగా భావిస్తూ ఇటు సంస్థను, అటు సమాజ అభివృద్ధికి తోడ్పడినందుకు గాను తనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శ్రమ శక్తి అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు ద్వారా నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డుకు సహకరించిన అధికారులకు, తోటి ఉద్యోగులకు, కన్జ్యూమర్స్‌కు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయసాగుపై అవగాహన

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే రైతు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు రైతులకు మార్కెట్లో గిరాకీ కలిగిన వరిరకాలు, తక్కువ యూరియా వాడకం, పంట మార్పిడి, నీటి ఆదా, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసులు, సర్పంచ్ బీసు ధనలక్ష్మి , ఉప సర్పంచ్ నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు ఉన్న సిపిఐ పట్టణ కమిటీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జెండాను గోరిగ శంకరయ్య, శివరాత్రి సమ్మయ్య, తాపీ మేస్త్రి వర్కర్స్ యూనియన్ జెండాను దుర్యోధన్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రామన్నపేట బ్రాంచ్ నందు జె రాణి,కొమ్మాయిగూడెం గ్రామంలో లారీ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ జెండాను బత్తుల సత్తయ్య,గోపగోని అశోక్ గౌడ్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ మాట్లాడుతూ చికాగో నగరంలో పుట్టిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. సీనియర్ నాయకులు గంగాపురం యాదయ్య, ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, భగవంతు, జగన్నాథ పంతులు, వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని లచ్చమ్మ గూడెం, చిల్లాపురం, జనగాం, లింగం వారి గూడెం, గుజ్జ, అల్లం దేవి చెరువు, గుడిమల్కాపురం, మహమ్మదాబాద్ గ్రామాలలో నారాయణపురం మండల కేంద్రంలో అమరజీవి పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్థూపం వద్ద ఎర్ర జెండాను ఎగరవేసి సిపిఐ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగొని గాలయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ, రైతు సంఘం, ఏఐటీయూసీ, మండల అధ్యక్షులు నల్లవెల్లి ముత్యాలు, దుబ్బాక సంజీవ, శాఖ కార్యదర్శులు కొప్పు సుధాకర్, దుబ్బాక కిషన్, బైకని రాజు, ఎర్రోళ్ల లింగయ్య, గడ్డం యాది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండల కేంద్రంలో వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో పలు సంఘాలకు చెందిన నాయకులు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వజ్జె శ్రీనివాస్, ఈదుల వీరపాపులు, శిగ రవి, వెంకన్న, భూమయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండల కేంద్రంలో ఐఎన్‌టి యుసి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెన్నగాని రాంబాబు గౌడ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలన్నారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్, మున్నా చిన్నకొమ్మలయ్య, నాగయ్య, ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/నూతనకల్** : పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో మేడేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 140వ మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశోజు మధు, మందడి భూపాల్ రెడ్డి, దగ్గుల మల్లయ్య, బొలగాని రమేష్, ముండ్ల మల్లయ్య, జటంగి సతీష్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మునగాల**: సమస్త కార్మికులు, కర్షకులు మేడే స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతరాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ, ఐఎన్‌టియుసి మండల కమిటిల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా చిల్లంచర్ల రఘునాథం స్మారక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీజెండాను పార్టీ సీనియర్ నాయకులు మామిడి చిన్నరాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవరెడ్డి, రాజేష్, ఉపేందర్‌రెడ్డి, నాగుల మహేష్, సాలె రవి, శ్రీను, శివ, సైదులు, వీరబాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు, ఆల్ మెకానిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే జెండాలను మేకల రాజేందర్‌రెడ్డి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ దుగ్గి వెంకన్న, పెద్దిశెట్టి సుధాకర్, మెకానిక్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, శివచారి, హామాలీ, మెకానిక్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : కార్మికుల కష్టార్జితంతోనే ప్రపంచ దేశాల ప్రగతి చక్రం ఆగకుండా తిరుగుతుందని సిపిఎం మండల కమిటి సభ్యుడు మడ్డి అంజిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకట్రామిరెడ్డి, ఉపసర్పంచ్ శొంటి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, శోభన్ బాబు, మామిడి శ్రీనివాస్, డాక్టరే షేక్ భాషా పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండల కేంద్రంలో సిఐటియు హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు జానయ్య, ఒగ్గు రవి, రణపంగ కృష్ణ, ఒగ్గు రాములు, అంజయ్య పాల్గొన్నారు.

మండలంలోని గాజులమల్కాపురంలో సిఐటియు కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి రామచంద్రయ్య, బచ్చలకూరి సైదులు, నవీన్, పందరి జగన్, శ్రీరాములు, రాంబాబు, సాయి, గణేష్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/కోదాడ రూరల్** : మండలంలోని ద్వారకుంట గ్రామంలో ఉపాధి హామీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు మిఠాయిలను పంపిణీ చేసి వారి సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, వెలది పద్మావతి, సతీష్, హమీద్, జరీనా, జయకృష్ణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట** : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) పురస్కరించుకొని రామన్నపేట మండలంలోని బోగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామసర్పంచ్ కూనూర్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, పారిశుధ్య సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బందికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, బైకానీ ఉమామహేష్ యాదవ్, వార్డు సభ్యులు, ఒకటో వార్డు గోగు ప్రమీల రమేష్ యాదవ్, ఐదవ వార్డ్ నేరటి మానస సురేష్ యాదవ్, 9వ వార్డు వనం అండాలు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, కరెంటు లైన్ మెన్ కునూరు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కేంద్రంలో తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి కృష్ణ కార్మిక జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి వనజ సైదులు, ఎంపిటిసి పూలపల్లి జనార్ధన్ రెడ్డి, పయ్యావుల రమేష్, బాలెంల బాబురావు, దాసరి బాలరాజు, బోడ నరసింహ, చుక్క అంజయ్య, బోడ యాదగిరి, బుర్రు అనిల్ తదితరులు పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మేడే 141 దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు, కూరెళ్ల గ్రామంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జెండాను భాషబోయిన చంద్రయ్య,సోమన బోయిన సత్తయ్య,సిపిఐ కూరెళ్ల గ్రామ శాఖ జెండాను శాఖ కార్యదర్శి సోమన పోయిన నరసింహ సిపిఎం గ్రామ శాఖ జెండాను తుమ్మల గూడెం యాదయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,సిపిఐ సిపిఎం మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్,వేముల బిక్షం,ఏఐటియుసి, సిఐటియు నాయకులు కప్పల బాలరాజు,అమ్మనగంటి సోమయ్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడుదామని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం పోచంపల్లిలో 140వ మేడే ఉత్సవాల్లో భాగంగా సిఐటియు పోచంపల్లి మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభా కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చౌటుప్పల్** : మున్సిపల్ కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించి అరుణ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీపీఐ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, రొండి నరసింహ, దాసరి అంజయ్య, రెహమాన్, బత్తుల సుధాకర్, రోషన్నగారి అంజయ్య, పాల్గొన్నారు.

# వాడవాడలా మేడే వేడుకలు




**ప్రజాపక్షం/డిండి;** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం డిండి మండలంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఎర్రజెండాలను పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎగరవేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి హాజరై రహమంతాపూర్, కందుకూరు, తవకలాపూర్, డిండి గ్రామాల్లో ఎర్రజెండాలను ఎగరవేశారు. ఏఐటీయూసీ కార్మిక జెండాను తవకలాపూర్ గ్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని సిపిఐ గ్రామశాఖల్లో ఎర్రజెండాలు ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, కేశవులు, శ్రీనయ్య, నాయకులు చక్రి, సాగర్, రమేష్, రాములు, అలయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించారు. గుండాల మండల పరిధిలోని తుర్కలషాపురం, సుద్దాల, అనంతారం, వెల్మజాల, మరిపడిగ, పాచిల్ల గ్రామాలలో సిపిఐ, ఐఏటీయూసీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాలను ఎగరవేశారు. గుండాల మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర జెండాను ఎగరవేసి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తక్షణమే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు సీమోన్, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రయ్య, కార్యవర్గ సభ్యులు కొమురయ్య, బిక్షం, రాములు, మహేష్, మల్లిఖార్జున్, పెద్దాపురం, మహేష్, ఎల్లయ్య, నరేష్, స్వామి, మోహన్‌రెడ్డి, సర్పంచ్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రాజీవ్‌గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు పాల్గొని ఐఎన్‌టీయూసీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, స్కైలాబ్‌నాయక్, ఠాకూర్ నాగేందర్‌సింగ్, నాగుల్‌మీరా, కిరణ్‌కుమార్, హఫీజ్, శివకృష్ణ, అబ్దుల్‌అలీం పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ....** మేడే వేడుకలను శుక్రవారం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, ధనావత్ చిట్టిబాబునాయక్, ఎండి.ఇలియాస్‌ఖాన్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, దుండిగాల అంజయ్య, అయిల వెంకన్న పాల్గొన్నారు.

**సమాజ అభివృద్ధికి కార్మికుల పాత్ర అపారమైనది- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు**

సమాజ అభివృద్ధి కార్మికుల పాత్ర అపారమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, లైట్ వెహికల్స్ మోటార్స్ వర్కర్స్ ఓనర్స్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాండురంగయ్య, కెవి.రెడ్డి, మహేష్, జాబీర్, సీపీఐ నాయకులు అంజనపల్లి రామలింగం, గువ్వల మట్టయ్య, సాలె జగన్, ఆర్.పద్మ, ఎస్‌కె.షమీం, లింగయ్య, సైదమ్మ, అంజయ్య, ప్రమీల, శ్రీనివాస్‌రెడ్డి, మోటార్స్ వెహికల్స్ నాయకులు సోమయ్య, సయ్యద్, శ్రీను, సలీం పాల్గొన్నారు.

**హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి- అంజిబాబు**

హక్కుల పరిరక్షణకు కార్మికులు ఉద్యమించాలని రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ముక్కెర అంజిబాబుయాదవ్ పిలుపునిచ్చారు. మేడే వేడుకలను పురస్కరించుకోని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జడ రాములుయాదవ్, కాసుల సత్యం, వడ్డెబోయిన శ్రీనివాస్, జాని తదితరులు పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా జరిగాయి. సిఐటియు, ఐఎన్‌టియుసి, తదితర కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సిఐటియు కార్యాలయంలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు వీధులలో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అనంతగిరి:** మేడే సమాజానికి ప్రగతి ప్రధాతలైన శ్రమ జీవులు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మేడే సందర్భంగా మండల పరిధిలోని శాంతినగర్ గ్రామం నుండి అనంతగిరి మండల కేంద్రానికి చేరుకుని అనంతరం భారీ ర్యాలీగా డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో కోదాడకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ గ్రామ సర్పంచ్ వాడకొప్పుల ఉమా లింగయ్య, ఉప సర్పంచ్ గరిడేపల్లి స్వాతి, వార్డు సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి ఎర్రసాని రవి, మండల యువజన సంఘం నాయకులు దేగ వీరన్న, నాగభద్రం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మండల కేంద్రం మాల్ వెంకటేశ్వరనగర్‌తో పాటు పలు గ్రామాలలో ఆరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, అంజల్‌రావు, బుచ్చయ్య, ఇద్దిరాములు, శ్రీరాములు, వెంకటయ్య, నరసింహ, శంషుద్దీన్, లక్ష్మ య్య, సైదులు, పెద్దయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చందంపేట;** చందంపేట మండలంలో శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం 140వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చిత్రియాల, పెద్దమూల, గన్నేర్లపల్లితో పాటు ఆయా గ్రామాలలో సిపిఐ జెండాలను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, శేఖర్‌రెడ్డి, వెంగలయ్య, సైదులు, సర్పంచ్ మంగ్లీబామ్, దేవీలాల్, మహేష్, వెంకటయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా వేములపల్లి మండల సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో 140వ మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి జిల్లా యాదగిరి జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దిరాల రంగారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వెంకటరెడ్డి,కత్తుల బిక్షం,బస్క పరమేష్, ధనమ్మ,శిరీష,ఝాన్సీ,యశ్వంత్,రోషన్,దయాకర్ వినయ్,శ్రీనివాస్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండలంలోని పెద్దదేవులపల్లి రెడ్డీస్ ల్యాబ్ పలు గ్రామాల్లో బిఆర్‌టియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ బిఆర్‌టియు కార్మికుల పక్షాన ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బైరం కృష్ణ ,మజ్జిగపువెంకట్ రెడ్డి,అనుముల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మర్రిగూడ చౌరస్తా వద్ద శుక్రవారం సిపిఐ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి మేడే జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుర్ర శేఖర్,కార్యవర్గ సభ్యులు ఎరుకలి నిరంజన్, ఆకుల రఘుమయ్య,నాయకులు కళ్లెట్ల లింగయ్య,అయితేగోని వెంకటయ్య,ఎరుకలి యాదయ్య,కొట్టం రాజయ్య, సత్యం,భూపతి రెడ్డి,పాల్గొన్నారు.






**ప్రజాపక్షం/చండూరు/ గట్టుప్పల :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని వంచకు గురిచేస్తూ కార్పొరేట్ ,పారిశ్రామిక రంగాలను ప్రోత్సహిస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తిర్పారి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 140వ మే డే ఉత్సవాలను గట్టుప్పల మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు , కార్మిక సంఘం నాయకులతో కలిసి పార్టీ అరుణ పతాకాన్ని తీర్పారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ , రైతు సంఘం జిల్లా కోశాధికారి కంపె దుర్గయ్య , మండల కార్యవర్గ సభ్యులు రాపోలు సత్తయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తా, వ్యవసాయ మార్కెట్ యార్డు, భవన నిర్మాణ కార్మిక సంఘాలలో జెండాలను ఎగరవేశారు. ముఖ్య అతిధిగా సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పేరికేటి శేఖరాచారి, సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళికృష్ణ, భవన కార్మిక సంఘం అధ్యక్షుడు ముదిగొండ లక్ష్మ య్య పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో 141వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి సుధనబోయిన రమేష్ పార్టీ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు జనంపాట జగన్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందుల సుందర మౌలేశ్వర్ రెడ్డి, జంగాల పుల్లయ్య పాల్గొన్నారు.



# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం



**ప్రజాపక్షం/నల్లగొండ(నార్కట్‌పల్లి):** ప్రపంచవ్యాప్తంగా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మేడే జరుపుకుంటున్నామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు.నార్కట్‌పల్లి నల్లగొండ చౌరస్తాలో సీనియర్ నాయకులు సీలోజు వెంకటయ్య సిపిఐ పతాకాన్ని, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు బండారు శ్రీనివాస్, ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, మండల నాయకులు వెంపటి శ్రీనివాస్, వంగాల నాగయ్య, దుబ్బ నరసింహ,తోడుసు సైదులు, బోడ మల్లేష్,శ్రీపతి స్వామి, పులసాని శ్రీనివాస్ రెడ్డి, వంగాల చంద్రయ్య,ఉప్పల సైదులు,అయిత రాజు వెంకయ్య,వెల్లంల వెంకన్న పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :నల్లగొండ ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డిపో అధ్యక్ష,కార్యదర్శులు వీఎస్ రెడ్డి,ఏఎల్ స్వామి జెండా ఆవిష్కరించారు.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులు కర్ర సైదిరెడ్డి, బాసాని వెంకటయ్య మాట్లాడుతూ,8 గంటల పని విధానం కోసం చికాగోలో కార్మికులపై జరిపిన కాల్పుల్లో అమరులైన వారి నెత్తుటి నుంచి పుట్టిందే ఎర్ర జెండా అని, ఆ స్ఫూర్తితోనే మే డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు.రీజియన్ కార్యదర్శి ఎన్ఆర్‌సి రాజు, ఎం. నందం,డీఎం రెడ్డి,కే.అంజయ్య,సీహెచ్ గోపయ్య నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్య ఉద్యమాలను నిర్వహించి, పోరాడి సాధించుకున్న తమ హక్కులను పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఐఎన్‌టియుసి, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఎఐటియుసి జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, బెజ్జం రమేష్, యడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల అంజిరెడ్డి, చింతలచెర్వు పుల్లయ్య, గోవిందు, పోకల ఆంజనేయులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ డిమాండ్లు నెరవేర్చుకోగలరని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మే డే సందర్భంగా పట్టణంలోని బీట్ మార్కెట్ వద్ద హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్,కార్పొరేటర్లు,హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం కోరారు. మండలంలోని వెంపటి, గొట్టిపర్తి, వెలుగుపల్లి అన్నారంలతోపాటు తుంగతుర్తి మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే 140 ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి శ్యాంసుందర్, పాల్వాయి పున్నయ్య, బొంకూరు ఎల్లయ్య, బజార్, మల్లెపాక లక్ష్మయ్య, లింగమల్లు నర్సయ్య పాల్గొన్నారు.









**ప్రజాపక్షం/మోతె** : మేడే దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టిపెల్లి సైదులు, శ్రీనివాస్, ఉపేందర్, మల్లయ్య, సత్యనారాయణ, వీరబాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి** : సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని తిరుమలగిరి చౌరస్తాలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డి ఫయాజ్, తిపిరాల శ్రీకాంత్, కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్, జంపాల మల్లయ్య పాల్గొన్నారు

**ప్రజాపక్షం/చివ్వెంల** : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతోపాటు, మండలంలోని పలు గ్రామాలలో ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. కుడకుడ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/బీబీనగర్** : ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కార్మికులు జెండాలు ఎగురవేసి కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బిఎంఎస్‌ఐఎన్‌టిసి తెలంగాణ కార్మిక విభాగం విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ కార్యాలయంలో కార్మికుల జెండా ఎగురవేసి దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పడిగం యాదగిరి, పొడిసెట్టి శ్రీనివాస్, రాజ మల్లేష్, చిన్న నాయక్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట** : చికాగో అమరుల స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి,



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ,ర్యాలీలు నిర్వహించి ఎర్ర చొక్కాలు ధరించి మే డే ఉత్సవాలు జరిపారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ప్రపంచ కార్మిక,కర్షక దినోత్సవం మేడే సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, ఇబ్రాహీంపూర్,, దత్తాయపల్లి గ్రామాల్లో సీపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. కార్మికుల శ్రేయస్సుకోసం ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలపు భగవంతు, కాశబోయిన పెద్దులు, హమాలి కార్మికులు గుజ్జుక మహిపాల్, సర్లెంగల రమేష్, హరనాథ్, అబ్దుల్లా, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోట కొండూరు మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ సిపిఎం ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ భవన నిర్మాణ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్, ఏఐటీయూసీ మోటకొండూర్ మండల కార్యదర్శి కొల్లూరు మల్లేష్ హాజరై ఏఐటీయూసీ స్తూపం దగ్గర జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు రేగు సిద్దయ్య, మండల కార్యదర్శి గాధగాని మాణిక్య, మండల కార్యవర్గ సభ్యులు బోల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో బజరంగ్ ఆటో కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి గౌరవాధ్యక్షులు సల్వాద్రి రవీందర్, కనక బోయిన ఆంజనేయులు సంయుక్తంగా మాట్లాడుతూ ఆటో కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు ఆదిమూలం రమేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు నానం చెర్ల వెంకటేష్, భూసి శివ, ఇంజమూరి సాయిలు పాల్గొన్నారు.



## నేడు నల్లగొండలో మెగా జాబ్ మేళా

**ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**124 కంపెనీలు, 5 వేల ఉద్యోగావకాశాలు**

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజాపాలప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఈనెల 2న నల్లగొండ జిల్లా కేందంలోని న్యాక్ సెంటర్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.124 కంపెనీలు పాల్గొనే ఈ మేళాను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభిస్తారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ,యాదాద్రి భువనగిరి, సూర్యపేట జిల్లాల నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరై సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఇంటర్ నుంచి పీజీ వరకు చదివిన యువతకు మ్యానుఫ్యాక్చరింగ్,బ్యాంకింగ్,డిజిటల్ మీడియా, ఫైనాన్స్, హెల్త్ కేర్, ఐటీ, బిజినెస్ సర్వీసులు,లాజిస్టిక్స్,హాస్పిటల్ రంగాల్లో సుమారు 5 వేల ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ఎక్కువ మంది హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## జనగణనలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వీయ గణన



**ప్రజాపక్షం/నల్లగొండ:** జనగణనలో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్కరూ వెంటనే స్వీయ గణన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.10 లక్షల మంది ఉద్యోగుల్లో ఇప్పటివరకు 5,464 మంది మాత్రమే స్వీయ గణన పూర్తి చేశారని, మిగిలిన వారందరూ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్వీయ గణనకు 5 నుంచి 10 నిమిషాలు మాత్రమే పడుతుందని తెలిపారు.డీఆర్డీఓ,డీఎంహెచ్‌ఓ,సంక్షేమ,విద్య,వ్యవసాయ శాఖల ఉద్యోగులందరూ స్వీయ గణన చేసుకోవాలని,ఎన్జీవోలు,గెజిటెడ్,రెవెన్యూ ఉద్యోగ సంఘాలు,స్వయం సహాయక సంఘాలు,రైతు సంఘాలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.జనగణన అన్ని పథకాల అమలుకు,అభివృద్ధి కార్యక్రమాలకు మూలమని, దీని ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## పిఆర్‌సి అమలు చేయాలి

**మంత్రి భట్టికి బంజారా ఉద్యోగుల వినతి**

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2024 నుంచి అమలు పరచాల్సిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను ఆయన కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఉద్యోగుల రెండవ పీఆర్‌సీని వెంటనే ప్రకటించి ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు పీఆర్‌సీ కోసం రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా పట్టణంలో నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్‌కంట్రోల్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా, చింతపల్లి బైపాస్, నందిపాడు చౌరస్తా వద్ద ప్రమాదాల నిరోధానాకి కెమెరా ఏర్పాటుతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద కనిపించేలా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నోష్ ఫార్మా కంపెనీ మూసివేయాలి

**ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి డిమాండ్**

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కార్మికుల ప్రాణాలు బలిగొంటున్న నోస్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శుక్రవారం చిట్యాల మండలం పిట్టంపల్లి సమీపంలోని నోస్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి బొడ్డు బాలకృష్ణ అనే కార్మికుడు మృతి చెందగా,పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని ఆయన తెలిపారు.20 రోజుల వ్యవధిలో రెండు సార్లు రియాక్టర్లు పేలడం భద్రతా లోపాలకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.



## వెంకటగిరి ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో వెంకటగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఘనంగా జరిగిన బ్రహ్మోత్సవాలు, స్వామివారి కల్యాణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, నరసింహస్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానికి అతి చేరువలో ఉన్న వెంకటగిరి ఆలయానికి విశిష్ట ప్రాముఖ్యత ఉన్నదని,రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కర్ణాకర్ గౌడ్, దేవస్థాన కమిటీ ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం

**ప్రజాపక్షం/చిట్యాల:** జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి హాకీ శిక్షణ శిబిరం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం ప్రారంభమైంది. శిక్షకులు గంగాపురం రాము ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీభిక్షం హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరక్టర్ వి రవిందర్, గ్రామ ప్రముఖులు పొలగోని స్వామి, కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, ఉపేందర్ హాజరయ్యారు.

## వాలీబాల్ శిక్షణ ప్రారంభం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నూకల చారిటబుల్ ట్రస్ట్ బీఎల్ఆర్ బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వాలీబాల్, హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. ముఖ్యంగా క్రీడల వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవరుడుతాయని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు గడగోజు అశోక్ చారి, మనోహర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో గ్రూప్-3 వారికి ప్రాధాన్యతనివ్వాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వర్గీకరణలోని గ్రూప్3 పరిధిలోకి వచ్చే సామాజిక వర్గాలకు ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్ 22 ద్వారా తీవ్ర అన్యాయం జరుగుతుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు.

# అవసరమైన చికిత్స అందించాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** చిన్నారుల్లో ఎదుగుదల లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వైద్యులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన నిర్వహించిన బాలల బరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఐదేండ్ల లోపు చిన్నారుల ఆరోగ్యం, పోషణ లోపం నివారణ కోసం బాలల బరోసా ఆరోగ్యానికి ఆరంభం పథకాన్ని 12 జనవరి 2026న ప్రారంభించిందని చెప్పారు. చాలామంది చిన్నారుల్లో పోషక లోపం, కిడ్నీ, గుండె, మెదడుకు సంబంధించిన లోపాలతో జన్మిస్తున్నారని చెప్పారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు చిన్నతనంలోనే గుర్తించి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన చికిత్స అందించాలన్నారు. అనంతరం 33 మంది చిన్నారులకు పరీక్షలను నిర్వహించి చికిత్సను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ కోటిరత్నం, డిడబ్ల్యుఓ నరసింహారావుతోపాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# 'డబుల్' ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి



**నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని తుంగపాడు వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డితో కలిసి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తుంగపాడులోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవంపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో తుంగపాడు వద్ద చేపట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. మిగిలిపోయిన చిన్నచిన్న మరమ్మతులు, ఇతర పనులు పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేయించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ కనెక్షన్ వంటి వాటిని పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్లు, అప్రోచ్‌రోడ్లు వేయాలని, చెత్తను తొలగించి మొక్కలను నాటి గ్రీనరీ పెంచాలన్నారు. మొత్తం పది బ్లాక్‌లో విద్యుత్ వైరింగ్ శుక్రవారం పూర్తి చేయాలని, పనులు పూర్తయిన ఇండ్లకు తాళాలు వేసి తాళాలు కస్టడీలో ఉంచుకోవాలని అన్నారు. కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన శిలాఫలకం, పబ్లిక్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలని, అవసరమైన 24గంటలు పనిచేసి రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలో తుంగపాడు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న దృష్ట్యా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుంగపాడు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీలో సమస్యలన్నింటిని పరిష్కరించాలని, మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీధర్ రెడ్డి, గృహ నిర్మాణశాఖ పీడీ రాజ్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వెలిదండ వీరారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరుచేసిన ప్రొఫెసర్ జయశంకర్ విశ్వ విద్యాలయ కళాశాలకు అనుబంధంగా నిర్మించనున్న ఫుడ్‌కోర్టుకు సంబంధించి హుజూర్‌నగర్ పట్టణం శివారులో ఉన్నటువంటి సర్వే నెంబర్ 1041లో ప్రభుత్వం భూసేకరణ చేపట్టిన విషయం విధితమే. కాని 1041 సర్వే నెంబర్‌లో కొంతమంది దళారులు బూచిందాకు తెరలేపారని పలువురు రైతులు ఆరోపిస్తూ నిజమైన రైతులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం ఫుడ్ కోర్టుకు సేకరిస్తున్న సర్వే నెంబర్ 1041లో ఉన్నటువంటి తమ వ్యవసాయ భూమి విషయంలో పదే పదే జోక్యం చేసుకుంటూ ఇతరులతో కమిషన్ మాట్లాడుకుని తాము లేనప్పుడు తమ భూమిని సర్వే చేయించి ఇతరుల పేరును రెవిన్యూ రికార్డులలో ఎక్కించే ప్రయత్నం చేస్తున్నటువంటి ముగ్దం నగర్‌కు చెందిన వెలిదండ వీరారెడ్డిపై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతూ హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులు జనిగ నాగమణి, జనగ సందీప్ లు తెలిపారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం తమ వ్యవసాయ భూమిని ఇతరులపై రికార్డులలో ఎక్కించాలని ప్రయత్నిస్తున్న వెలిదండ వీరారెడ్డినిని మాకు అన్యాయం చేస్తున్నారేమిటి అనిఅడుగగా నా ఇష్టం నాకు అవతల వాళ్లు పది లక్షలు ఇస్తా అన్నారు. అందుకే వారి పేరు మీద భూమిని రికార్డులో ఎక్కిస్తా అంటూ బెదిరిస్తూ పులిచింతల నరేందర్‌రెడ్డితో కలిసి మహిళ అని చూడకుండా తన తల్లి జనగ నాగమణిపై తనపై విచక్షణరహితంగా దాడిచేసి రక్తం వచ్చేటట్లు కొట్టారని, ఇలాంటి కమీషన్ కోసం రైతులపై భౌతిక దాడులు చేస్తూ, భూమి ఇవ్వటం ఇష్టంలేని రైతులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్న వెలిదండ వీరారెడ్డిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు జనిగ సందీప్ తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డి చొరవతో అభివృద్ధి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వం పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేస్తున్నదని,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో అభివృద్ధి జరుగుతుందని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 19 డివిజన్ శ్రీ నగర్ కాలనీలో చందనబోయిన జానకి రాములు,సుజాత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కార్పొరేటర్ గణేష్ పాల్గొన్నారు.

## 11 కేవీ వైరు తెగిపడి నిమ్మ తోట దగ్ధం



**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రూ.5 లక్షల నష్టం**

**ప్రజాపక్షం/తిప్పర్తి:** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గాలులకు 11 కేవీ విద్యుత్ వైరు తెగి వరి పొలంలో పడింది.మంటలు వ్యాపించి పక్కనే ఉన్న కంచర్ల వివేకానంద రెడ్డి నిమ్మ తోటకు అంటుకోవడంతో 40 నిమ్మ చెట్లు,50 బస్తాల కోసిన నిమ్మకాయలు,పైపులు,పూరి గుడిసె దగ్ధమయ్యాయి.కౌలు రైతు నూకల విజయ్ మాట్లాడుతూ,లూజు లైన్లవల్లే ప్రమాదం జరిగిందని, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## సోమన్నకు శ్రమశక్తి అవార్డు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే డే వేడుకల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఐఎన్‌టియూసీ అధ్యక్షుడు అంబటి సోమన్నకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు ప్రదానం చేశారు.ఐఎన్‌టియూసీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా,జిల్లా ఉపాధ్యక్షునిగా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా జిల్లా కార్మికులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈఅవార్డును జిల్లా కార్మికులకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కొనుగోలు చేసిన వెంటనే రైతులకు ఖాతాలో డబ్బులు



**ప్రజాపక్షం/బీబీనగర్** : రైతుల ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెగూడెం, పడమటి సోమారం, రుద్రవెల్లి, మక్త అనంతారం, వెంకిర్యాల గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తగు చర్యలు తీసుకుంటామని కొనుగోలు కేంద్రాలలో ఎప్పటికప్పుడు కాంటవేసి వరి ధాన్యం మిల్లులకు తరలిస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట తాసిల్దార్ శ్యాం శ్యాంసుందర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య పాల్గొన్నారు.